# బోధనాభ్యసన ప్రక్రియల్లో లింగ వివక్షత యొక్క ఔచిత్యం

# RELEVANCE OF GENDER DIMENSIONS IN TEACHING & LEARNING PROCESSES

## RECOGNISING DIVERSITY



*DGS, NCERT*

తరగతి గది యొక్క సాంఘిక మరియు విద్యా పరమైన సందర్భాన్ని పరిశీలిస్తే తరగతిలో బహుళవర్గాలు, బహుళ కులాలు, బహుళ మతాలు, వైకల్యం లింగ భేదాలు గల విద్యార్థులు ఉంటారు. తరగతి గదిలో అభ్యాసకులు విభిన్న జాతులు, సంస్కృతులు, భాషలు, దృక్పథాలు, ప్రత్యేక అవసరాలు మరియు సామాజిక-ఆర్థిక నేపథ్యాలను కలిగి ఉంటారు. ఈ వర్గాలన్నింటలో వివిధ స్థాయిల్లో లింగ భావన నెలకొని ఉన్నది.

తరగతి గదిలోకి ప్రవేశించిన ప్రతి విద్యార్థి పూర్వపు జ్ఞానాన్ని కలిగి ఉంటాడు. సామాజిక - ఆర్థిక నేపథ్యాలు, విభిన్న దృక్పథాలతో విద్యార్థులు తమ మాతృభాష మరియు తమ జాతి సంస్కృతి సంప్రదాయాల నిర్మించిన జ్ఞానంతో పాఠశాలకు వస్తారు. విలువలు ఇంటి నుండి సమాజ పరిసరాల నుండి పెంపొందుతాయి.

***మూలం :*** *సమ్మిళిత తరగతి గదుల గురించిన నివేదిక, సామాజిక చేరిక, ఎక్స్‌క్లోజన్, వైవిధ్యం గురించిన నివేదిక Perspective, Policies & Practices, Care (దృష్టికోణం, విధానాలు మరియు ఆచరణ) (Dekshal Society and UNISEF, Deskkal Pub, Delhi - 2010)*

| అభ్యసనా ఫలితాలు |
|---|
| • ఉపాధ్యాయులు మరియు విద్యార్థులలో ఉన్న లింగ పక్షపాత వైఖరులు మరియు ప్రవర్తనను గుర్తించుట |
| • వివిధ విభాగాల లావాదేవీలలో లింగ సున్నితమైన బోధనా ప్రక్రియలను అభివృద్ధి చేయుట |
| • లింగ సున్నితమైన తరగతి గది వాతావరణాన్ని నిర్మించి అభ్యసనా కార్యకలాపాలను ఉపయోగించుట. అవలంభించుట. |

## ఇతివృత్తం గురించిన సంక్షిప్త పరిచయం

ఈ మాడ్యూల్ లింగ మరియు బోధనా ప్రక్రియల గురించి ఒక దృక్పథాన్ని నిర్మిస్తుంది. వివిధ సబ్జక్టులలో లింగ భావనను గురించిన దృష్టికోణాలను అర్థం చేయడానికి, అంతఃదృష్టిని ఏర్పరచడానికి తోడ్పడుతుంది. ఉపాధ్యాయులకు లింగానికి సంబంధించిన సమస్యలపై వారి సున్నితత్వం మరియు అవగాహనను పదును పెట్టడానికి సహాయపడుతుంది. లింగ వివక్షత లేని కొన్ని పద్ధతులను అభివృద్ధి చేయడంలో వారికి ఆచరణాత్మక మార్గదర్శకాలను అందిస్తుంది.

దీనిలో చేర్చిన కృత్యాలు తరగతి గదిలో స్నేహ పూర్వక వాతావరణాన్ని పెంపొందించే లక్ష్యంతో ఉన్నాయి. ఈ మాడ్యూల్ ఉపాధ్యాయుల పాత్రను సౌకర్యకర్తగా పునర్నిర్వచించింది. వారు వారి సానుకూల వైఖరి మరియు బోధనా ప్రక్రియ ద్వారా సాంఘికీకరణ ప్రక్రియల ద్వారా పొందిన లింగ భావన గురించి నెలకొన్న అపోహలను మరియు మూస ధోరణులను వదిలిపెట్టడంలో సహాయపడుతుంది.

## అభ్యసనా ఫలితాలు

- బాలికా విద్య మరియు సాధికారతను పెంచడంలో పాఠ్యాంశాలు మరియు పాఠ్యపుస్తకాల పాత్రను అవగాహన చేసుకొనుట.
- వివిధ రంగాలలో విజేతలుగా నిల్చిన మహిళలను గుర్తించడం, వారి సేవలు/కృషిని ఆయా రంగాలలో చూపడం. వారి యొక్క ఉదాహరణలతో సహకారాన్ని గుర్తించుట.
- లింగానికి సంబంధించిన ప్రస్తుత మూస వైఖరులు మరియు పక్షపాతాలను ప్రశ్నించుట. విమర్శనాత్మకంగా పరిశీలించుట.
- వివిధ రకాలైన వివక్షత యొక్క స్వభావం మరియు మూలాలను అర్థం చేసుకొనుట.
- రాజకీయ, సామాజిక, సాంస్కృతిక మరియు పర్యావరణ ప్రక్రియలలో మహిళల భాగస్వామ్యం మరియు సహకారాన్ని గుర్తించి అభినందించుట.

## అభ్యసనా లక్ష్యాలను సాధించడానికి బోధనా ప్రక్రియలు (Pedagogies for Achieving Learning Outcomes)

సామాజిక నిర్మాణం అనేది నిరంతర ప్రక్రియ. దీనిలో వ్యక్తి మరియు విస్తృత సామాజిక ప్రక్రియలు కీలక పాత్ర పోషిస్తాయి. సాంఘికీకరణ మరియు విద్య వంటి సామాజిక ప్రక్రియలు కూడా సామాజిక నిర్మాణానికి

సహాయపడతాయి. అటువంటి సామాజిక నిర్మాణానికి లింగం ఒక ఉదాహరణ. లింగం అనేది పురుషులు, మహిళలు మరియు మూడవ లింగానికి మధ్య జీవసంబంధమైన వ్యత్యాసాన్ని సూచిస్తుంది. అయితే లింగం స్త్రీలు, పురుషులు మరియు లింగ మార్పిడి మధ్య సామాజికంగా నిర్ణయించి మరియు సాంస్కృతికంగా నిర్దిష్టంగా ఉన్న వ్యత్యాసాన్ని సూచిస్తుంది. లింగ సంబంధాలు మరియు విధులు క్రియాశీలకమైనవి, మరియు సామాజిక సంబంధాలు మరియు పరస్పర చర్యల యొక్క చరిత్ర ద్వారా రూపొందించబడినవి. అవి సమయం, ప్రదేశం వ్యక్తుల మధ్య మారవచ్చు. ఇతర కారణాలు అనగా పోటి, వర్గం, మతం, జాతి, వైకల్యం ద్వారా కూడా ప్రభావితమవుతాయి.

మన లింగ గుర్తింపులు ఎలా చోటుచేసుకుంటున్నాయో, పురుషులు, మహిళలు మరియు లింగమార్పిడి చేసే వారిగా మనం ఎలా ప్రవర్తిస్తామో నిర్ణయిస్తాయి. ఈ లింగ పాత్రలు సరైనవా, కావా అనే వాదన మొదలవుతుంది. లింగ నిర్ధారణ ద్వారా భిన్నంగా వ్యవహరిస్తున్నాం అనే వాస్తవం మనం ప్రకృతిలో భిన్నంగా ఉన్నందున సమానత్వాన్ని చేరుకోకుండా నిరోధిస్తుందా? లేదా? అనే విషయంలో మనయి ఎలా భావింపబడుతున్నాం అని మనం గ్రహించాలి.

## కృత్యం

కింది పట్టిక మగ లేదా ఆడ లక్షణాలను గుర్తించడం.

| లక్షణాలు | స్త్రీ | పురుషుడు |
|---|---|---|
| ఆధారపడువారు | | |
| శక్తివంతమైన వారు | | |
| సమర్ధవంతమైన వారు | | |
| భావోద్వేగం కలిగి ఉన్నవారు | | |
| నిర్ణేతలు | | |
| ఇంటి పని చూచువారు | | |
| నాయకులు | | |
| ధైర్యవంతులు | | |
| ఆధిపత్యం కలిగి ఉన్నవారు | | |
| పిరికితనం కలిగిన వారు | | |
| పుకారు పుట్టించువారు | | |

ఈ జాబితా అసంపూర్ణమైనది, మీరు మరిన్ని ఉదాహరణలు జోడించవచ్చు. ఈ కృత్యం స్త్రీ, పురుషులలో ఉన్న మూస లక్షణాలను గుర్తించుటకు ఉపయోగపడుతుంది.

## కృత్యం

ముద్రణా మాధ్యమంలోనూ, అముద్రణా మాధ్యమంలోనూ పురుషులు మరియు స్త్రీలను చిత్రీకరించిన విధానాన్ని విశ్లేషించండి. ప్రకటనలలో మహిళలు మరియు పురుషులు చేసే కృత్యాలను గుర్తించండి. వారు ప్రోత్సహిస్తున్న ఉత్పత్తుల జాబితాను రూపొందించండి. మీడియా చిత్రణలో పురుషులు మరియు మహిళలు ఏ ఉద్యోగాలు చేస్తున్నారు? వారి యొక్క మూస లక్షణాలను మీడియాలో నొక్కి చెప్పే విధంగా వీటికి సంబంధించిన మీడియా చిత్రణ గురించి కూడా చర్చించవచ్చు.

### ఉపాధ్యాయుని పాత్ర

అధికారికంగా మరియు అనధికారికంగా వారి స్వంత సాంఘికీకరణ ఫలితంగా లింగ పక్షపాత వైఖరిని ఉపాధ్యాయుడు ప్రోత్సాహపరుస్తాడు. అందువల్ల ఉపాధ్యాయులందరూ తరగతిలోకి ప్రవేశించేటప్పుడు తమ స్వంత పక్షపాతాలు / వివక్షతలను వదిలి వేయాలి. బాలికలు ముఖ్యంగా లింగ వివక్షతకు గురియైనవారు, ఎస్.సి. మరియు ఎస్.టి విద్యార్థుల వంటి అట్టడుగు సమూహాల నుండి పాఠ్యపుస్తకాల్లో పక్షపాతం / మూస పద్ధతి, ద్వారా నిరాదరణకు గురియైన వారు, నిష్క్రియాత్మక పాత్రలలో మహిళల ప్రాతినిధ్యం మరియు ప్రగతిశీల పాత్రలో పురుషులు ఉన్న కారణంగా వారి స్వంత అభ్యాస వాతావరణంలో తరుచుగా దూరమవుతారు. పాత్రలు మరియు బాధ్యతల ఎంపిక పంపిణీ మరియు కార్యకలాపాల కేటాయింపు (deregateroy Language) వాడకం మొదలైన వాటిలో ఉపాధ్యాయుల వివక్షాపూరిత వైఖరి చూపించే అవకాశం ఉంది. ఇటువంటి వైఖరి తక్కువ ఆత్మ గౌరవాన్ని మరియు పరాయీకరణ భావనను సృష్టిస్తుంది. ఇది తరగతి గది కార్యకలాపాల్లో అభ్యాసకుల స్థాయిని ప్రభావితం చేస్తుంది. ఇక్కడ గురువు అర్థవంతమైన పాత్ర పోషిస్తారు. శిక్షణార్థులందరూ చురుకుగా కలసి పాల్గొనేలా ఉపాధ్యాయుడు బోధనాభ్యాసన వాతావరణం కల్పించాలి. అభ్యాసకుల యొక్క వాతావరణం నుండి అభ్యాస పరిస్థితులను అంచనావేయవచ్చు. బాలికలు కూడా చురుకుగా పాల్గొంటున్నారని నిర్ధారించుకోవడం చాలా ముఖ్యం. ఉపాధ్యాయుడు మొదట అన్ని పాఠశాల కార్యకలాపాలలో లింగ భేదాలను గుర్తించి తదనుగుణంగా తరగతి గదిలో మరియు తరగతి గది బయట కృత్యాలను రూపొందించి అమలు చేయాలి. ఈ ప్రయత్నం తరగతి గదిలో బాలికలతో సహా విద్యార్థులందరూ తమ అనుభవాలను, ప్రశ్నలను పంచుకోగలిగే వాతావరణాన్ని సృష్టించే అవకాశం ఉంది. ఉన్న పక్షపాతాలకు, మూస పద్ధతులకు, వాదాలకు, పరిష్కారాలను రూపొందించాలి.

పాఠశాలలో బోధించే అవసరమైన విషయావగాహన మరియు తగిన జ్ఞానంతో కూడి విద్యా ప్రణాళిక ఉంటుంది. ఏదేమైనా అంతర్గత విద్యాప్రణాళిక (కరికులమ్) అని పిలవబడే పాఠశాల వ్యవస్థలో అనధికారికంగా బోధించే కొన్ని అంశాలు ఉన్నాయి. పాఠశాల ప్రక్రియలో విద్యార్థులు తన తోటి వారితో వ్యవహరించే ప్రవర్తనలు, దృక్పథాలు మరియు వైఖరులు ఉన్నాయి. విద్యార్థులలో దాగి ఉన్న పాఠ్యాంశాల భావనలు అధికారికంగా అధ్యయనంలో భాగం కావచ్చు, కాకపోవచ్చు ఉదాహరణకు తోటి వారు, ఉపాధ్యాయులు లేదా ఇతర పెద్దలతో ఉన్న విద్యార్థుల వర్గం, జాతి, మతం అభ్యాసం ఆధారంగా వేర్వేరు వ్యక్తులను వారు ఎలా గ్రహిస్తారు. అనేది తరగతిగది లోపల మరియు అనుకోని రీతిలో జరుగుతుంది. విద్యార్థులు దీనిని ఆమోదయోగ్యమైన లేదా ఆమోదయోగ్యం కానిదిగా భావిస్తారు. ఇటువంటి ఆలోచనలు మరియు ప్రవర్తనలు సాధారణంగా అధికారిక విధానాలలో తెలియవు, అవి మారాల్సిన అవసరం లేదని కూడా తాత్కాలికంగా భావిస్తారు.

అంతర్గత విద్యా ప్రణాళిక (కరికులమ్)లో లింగ భావన అనేది మూలంగా అవుతుంది. తరగతి గది మరియు పాఠశాల లోపల భౌతిక స్థలాలను లింగ ప్రాతిపదికన విభజించడం, బాలురు మరియు బాలికలకు వేర్వేరు పనులను కేటాయించడం. నిత్య కృత్యాలు, ఆచారాలు మరియు లింగంతో సహా సంస్థాగత ఏర్పాట్ల ద్వారా ఇది విధి విధానాలుగా మారుతున్నది. రోజువారీ పాఠశాల కృత్యాలు, బహుమతులు మరియు శిక్షల వ్యవస్థలు, బాలబాలికల క్రమశిక్షణ వ్యూహాలు, ఉపాధ్యాయులు ముద్రలువేయడం, ఉపాధ్యాయ-విద్యార్థి మరియు విద్యార్థి - విద్యార్థి మధ్య పరస్పర చర్యలుగా ఉంటున్నాయి. పాఠశాలలో బాలురు బాలికలు ఉపయోగించే ఆటస్థల సరిహద్దులు మరియు వారికి అందించే అధికారిక ఆటలు కూడా విభిన్నమైనవి.

"పాఠశాల కార్యక్రమాలలో ముఖ్య అతిధికి పుష్పగుచ్ఛాలు ఇవ్వడానికి బాలికలు, మహిళలను మాత్రమే ఎందుకు ఎంపిక మీకు ఎప్పుడైనా ఆశ్చర్యం కలిగించింది? (ఆలోచించారా?)

## వివిధ సబ్జక్టుల బోధనలో లింగభావన సమ్మిళితపర్చడం

లింగభావన అన్ని విషయాలతో నెలకొన్నది మరియు  జ్ఞాన నిర్మాణానికి ఆధారమైనదని తెలిసిన నిజం. వివిధ సబ్జక్టులలో బాలికలు, మహిళలు పాత్ర మసకబారడం మరియు తక్కువ ప్రాతినిధ్యం వహించడం అనే సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. ప్రతి సబ్జెక్టులోని విషయాలలో ఉపయోగించిన భాషా మాధ్యమం వల్ల లింగ అసమానతలు సహజంగానే అనిపిస్తుంటాము. దీన్ని విమర్శనాత్మకంగా సవాలు చేయడం మరియు అసమానతలను పరిష్కరించడానికి ఈ జ్ఞానాన్ని పునర్నిర్మించడం చాలా ముఖ్యం.

### *భాషల బోధనతో లింగ భావనలను మిళితం చేయడం*

భాష - అన్ని విభాగాలలో ఇమిడి ఉంటుంది మరియు జ్ఞాన నిర్మాణానికి ప్రాథమికమైనది. ఫలితంగా ఇది లింగ సంబంధాలను విస్తృతమైన ప్రభావితం చేస్తుంది. అందువల్ల భాషా ప్రయోగాల విషయంలో అధికార స్వల్పక వ్యత్యాసాల పట్ల పిల్లలను జాగ్రత్తపర్చాలి. ఇది ఇప్పటికే మనలో నెలకొన్న వాటిని తొలగించకుండా, దాని పట్ల మన వైఖరిని కూడా రూపొందిస్తుంది. అందువల్ల భాషని భిన్నంగా ఉపయోగించడం ద్వారా వాస్తవ పరిస్థితులను, సన్నివేశాలను మారుస్తుంది.

విద్యార్థుల్లో జ్ఞాననిర్మాణాన్ని కల్గించడానికి దృశ్యసామగ్రి, చిత్రాలు వంటివి కీలకపాత్ర పోషిస్తాయి. కాబట్టి వీటి మీద వెంటనే దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. అందువల్ల లింగ సంబంధిత ఒక్కటి భాషను ప్రోత్సహించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారు. మనము భాషను జాగ్రత్తగా విశ్లేషిస్తే, పదాలు మరియు వ్యక్తీకరణలు వంటి పెద్ద సంఖ్యలో అంశాలు లింగ మూస పద్ధతులను శాశ్వతం చేస్తాయని అర్థమౌతుంది. అందువల్ల తరగతి గదిలో లింగ తటస్థ భాషను ఉపయోగించాల్సిన అవసరం ఉంది. మనిషి అనే పదానికి  ఉదాహరణగా తీసుకుందాం. Man అనేది సాధారణ పదం కాదు. మనిషి వంటి పదాలకు ప్రత్యామ్నాయాల గురించి మనం ఆలోచించాలి. మనుషులకు మానవులు లేదా మానవత్వం అనే కొన్ని ప్రత్యామ్నాయాల గురించి మనం ఆలోచించాలి.

మన భాష లింగ తటస్థంగా (Gender neutral) మరియు లింగ సహితంగా (Gender Inclusie) ఉండాలి. సెక్సిజం యొక్క సాధారణ వ్యక్తి పురుష నామవాచకాలు (ఉదా॥ మనిషి, పోలీస్) మరియు పురుష సర్వనామాలు (ఉదా॥అతన్ని, అతను) ప్రజలను సూచించినప్పుడు వాడు పదాలు. సర్వనామ ఎంపికతోపాటు,

లింగ – తటస్థ పదాల వాడకానికి మనం సున్నితంగా ఉండాలి. ఈ విధంగా మనం లింగ తటస్థీకరణం సాధించగలం అనగా లింగ ప్రమాణాల యొక్క నకిలీ పదభాషల యొక్క తొలగింపు అనగా (Man, Compounds) (eg chairman, Spokesman, Salesman, foreman) అలాగే గుర్తింపు పొందిన పదాలు (female doctor, female teacher) మరియు Man, Cameraman / Camera woman అలాగే సౌష్టవ పద బంధాల వాడకం Mr/Mrs మరియు Miss వాటిని Mr మరియు Ms అని మార్పు చెందాయి. కింద కొన్ని పదాలు ఉన్నాయి.

## కృత్యం

కింద ఉన్న వారి లింగ తటస్థ రూపాలను రాయండి.

| | | |
|---|---|---|
| స్టీవార్డెస్ | : | ................................... |
| పోలీస్‌మెన్ | : | ................................... |
| మెయిల్‌మేన్ | : | ................................... |
| చైర్మన్ | : | ................................... |
| స్పోక్స్‌మేన్ | : | ................................... |
| యాంకర్ మేన్ | : | ................................... |
| కవయిత్రి | : | ................................... |
| నటి | : | ................................... |
| పురుషుడు మానవజాతి | : | ................................... |
| భార్య లేక భర్త | : | ................................... |
| మదరింగ్ | : | ................................... |
| ఫోర్ మ్యాన్ | : | ................................... |
| సేల్స్ మేన్ షిప్ | : | ................................... |
| గృహిణి | : | ................................... |

**చర్చ :**

అనేక సందర్భాలలో ఉపాధ్యాయ / ఉపాధ్యాయినీల భాషాశైలి 'పురుషత్వం' మరియు 'స్త్రీత్వం' యొక్క వ్యక్తిగత గుర్తింపుకు భాషకు లోతైన సంబంధం ఉంటుంది. ఉపాధ్యాయ / ఉపాధ్యాయినీల ద్వారా మాట్లాడబడే భాష అమ్మాయిలు మరియు అబ్బాయిల మధ్య లింగ భేదాల హద్దులను నిశ్చయించేలా ఉంటోంది. కింద ఇవ్వబడిన పరిస్థితి సాధారణ భారతీయ సమాజం నుండి తీసుకోబడింది. లింగ సున్నితత్వం యొక్క దృక్పథాలలో ఇవి ఎందుకు అసామాన్యం మరియు అసమానంగా ఉన్నాయో. వీటిపై చర్చించుదాం..

**పరిస్థితి :**

ఒక కుటుంబంలోని కవల సోదర సోదరీమణులు 10వ తరగతి బోర్డ్ పరీక్షలో ఒకే రకమైన అర్హత గల మార్కులు సాధించారు. వారు ఇపుడు 11వ తరగతి భౌతికశాస్త్ర అధ్యాపకురాలి వద్ద కూర్చొని 11వ తరగతిలో పాఠాల కూర్పు గురించి మాట్లాడుకొంటున్నారు.

**సోదరి** : మేడమ్ మీకు తెలుసుకదా! నాకు భౌతికశాస్త్రమంటే ఎంత ఇష్టమో!

**సోదరుడు** : అవును మేడమ్, కాదంబరి ఇంటి వద్ద చిన్న చిన్న ప్రయోగాలు చేస్తుంటుంది. బల్బ్ యొక్క ఫ్యూజు పోతే తనే వేస్తుంది. తనకు భౌతికశాస్త్రమే ఇవ్వండి.

**అధ్యాపకురాలు** : కౌస్తుభ్! నీవు ఏం చెపుతున్నావు? 10వ తరగతి పాసైతే వొకేషనల్ చదువుతావా? అది కూడా ఫ్యాషన్ డిజైనింగ్? నీవు భౌతికశాస్త్రంలోనికి వచ్చేయి మరియు కాదాంబరికి ఫ్యాషన్ డిజైనింగ్ ఇద్దాం. దానిలో బట్టిపట్టి పాసుకావచ్చు. అమ్మాయిలు బాగా బట్టీ పడతారు.

**సోదరి, సోదరుడు** : మేడమ్, మీరు మహిళై ఉండి కూడా, అది కూడా ఫిజిక్స్ టీచర్, మీరే .......

**అధ్యాపకురాలు** : ఏదో అలా చేసేసాను. మేడం క్యూరీ కాలేకపోయాను కదా.

## NCERT పాఠ్యపుస్తం (మారిగోల్డ్ క్లాస్-5) ఉదాహరణ

### *ఉదాహరణ - 1*

ఉదాహరణకు "నింగ్థౌ ఎవరు"? అనే అధ్యాయంలో ముగ్గురు కుమారులు మరియు ఒక కుమార్తెను కలిగి ఉన్న మణిపూర్ రాజు మరియు రాణి గురించిన కథ. ఈ కథలో ముగ్గురు కుమారులు ఉన్నప్పటికీ వారు తమ కుమార్తెను తరువాత వారసునిగా ఎన్నుకుంటారు. తద్వారా పెద్దకొడుకును తదుపరి రాజుగా ప్రకటించే పాతకాలపు ఆచారాన్ని ధిక్కరిస్తారు.

### చర్చనీయాంశాలు

- బాలికల స్థితిని ప్రభావితం చేసే సమాజంలో ప్రబలంగా ఉన్న ఇతర పితృస్వామ్య నిబంధనలు ఏమిటి?
- మంచి పాలకుడిగా ఉండటానికి భౌతిక లక్షణాలు సరిపోతాయా?
- అధికారం మరియు అధికారం యొక్క పదవులను స్వీకరించడంలో బాలికలు / మహిళలు పురుషుల కంటే తక్కువ సామర్థ్యం కలిగి ఉన్నారా?
- శక్తివంతమైన మరియు నిర్ణయాత్మక పాత్రలలో ఉన్న స్థానిక మహిళల ఉదాహరణలను పరిచయం చేయండి.

### *ఉదాహరణ - 2*

మేరిగోల్డ్ (క్లాస్ 5 పేజి 165) లెట్స్ టాక్....... (మాట్లాడదాం....)

కరదీపిక 4

### కింది భాగాన్ని జాగ్రత్తగా చదువండి :

ఒక రోజు మీనా మామిడికాయను కోసి ఇంటికి తెస్తుంది. ఆమె అమ్మమ్మ పెద్ద ముక్కను రాజుకు ఇస్తుంది. ఎందుకంటే అతను అబ్బాయి. మీనా తన ముక్కను తీసుకోలేదు. ఆమె ఇద్దరిలో పెద్దది మరియు మామిడికాయను తెచ్చింది ఆమే. తన వాటాపై తనకు ఎక్కువ హక్కు ఉందని ఆమె నొక్కి చెప్పింది. ఆమె తండ్రి మామిడిని సమానంగా విభజిస్తాడు.

### ప్రశ్నలకు సమాధానాలివ్వండి :

1) మామిడిని ఇంటికి తీసుకువచ్చింది ఎవరు?

2) మీనా అమ్మమ్మ రాజుకు పెద్ద ముక్క ఎందుకు వచ్చింది?

3) పెద్ద ముక్క ఎవరికి లభించిందని మీరు అనుకుంటున్నారు?

### చర్చనీయాంశాలు :

- వనరులు మరియు స్థలాలను పంచుకోవడంలో (శారీరక చైతన్యం, సమయం లేదా మరేదైనా) మీ కుటుంబంలో అబ్బాయిల, అమ్మాయిల గురించి ఏదైనా వివక్షతను మీరు గమనించారా?
- సమాజంలోని మగ వారి మూస పద్ధతులను విచ్ఛిన్నం చేయడంలో చురుకుగా పాల్గొనడం ముఖ్యమా?

## సాంఘికశాస్త్ర బోధనలో లింగ భావనను మిళితం చేయడం

పాఠశాల విద్యలో దశలు అనగా ఎలిమెంటరీ దశ నుండి విద్యా ప్రణాళికలో ఒక ముఖ్యమైన అంతర్భాగంగా ఉంది. ఇది కుటుంబాలు, సంఘాలు, సంస్కృతి సంస్థలను ప్రభావితం చేసే వ్యక్తిగత మరియు సామూహిక మానవ ప్రవర్తనను అన్వేషించడానికి ప్రయత్నిస్తుంది. ఆలోచనలు, నియమాలు మరియు విలువలు గురించి అన్వేషించడానికి, ఆకళింపు చేసుకోవడానికి తోడ్పడుతుంది. సాంఘిక శాస్త్రాల యొక్క ప్రాథమిక లక్ష్యం ఏమిటంటే **(ఎ)**విద్యార్థులకు లింగం, మతం, ప్రాంతం తరగతి మరియు వైకల్యపరంగా వైవిధ్యాన్ని గుర్తించి గౌరవించుట **(బి)** అందరినీ సమానంగా చూడటానికి వీలు కల్పించే పరిస్థితులు, ప్రజాస్వామ్యం వంటి సమస్యలపై మరియు నిరంకుశత్వం, అధికారం మరియు పాలన, కులం, జాతి మరియు తెగ, లింగ మరియు పితృస్వామ్యం సాధారణీకరణలు మరియు పక్షపాతం మొదలైనటువంటి వాటిపై అవగాహన కల్పించుట **(సి)** సామాజిక, రాజకీయ, ఆర్థిక సంస్థలు / సమస్యలు మరియు మహిళల స్థితిని ప్రభావితం చేసే అసమానత యొక్క వివిధ కోణాలను విమర్శనాత్మకంగా పరిశీలించుట **(డి)** తాము గ్రహించిన వివిధ ఆలోచనలు, సంస్థలు మరియు ప్రవర్తనల గురించి ప్రశ్నించుట మరియు పరిశీలించుట.

జాతీయోద్యములో పనిచేసిన మహిళల గురించికాని, బాల పోరాటాల్లో మహిళల గురించిగాని “జోడించి కదిలించు విధానం” పద్ధతిలో సేకరించిన వివరాలు. మహిళల స్థితిని ఏకీకృతం చేయడానికి మాత్రమే ఉపయోగపడుతుంది. దీనికి కారణం మన వాచకాల్లోని కథనం సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ ప్రక్రియల్లో మహిళల భాగస్వామ్యాన్ని తక్కువగా చేసి పురుషుల పాత్రకు ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చింది. సాంఘిక శాస్త్ర పాఠ్యపుస్తకాల్లోని విభాగాలలో మహిళలను భాగస్వామ్యాన్ని ఇతి వృత్తాలుగా చేసి చర్చకు అవకాశం కల్పించారు.

సాంఘీక శాస్త్రాల యొక్క ఒక ముఖ్యమైన అంశం ఏమనగా అభ్యసన ప్రక్రియల్లో స్థానిక అంశాలను మిళితం చేయడం, ఇందుకనువైన కృత్యాలను నిర్వహించడం. ఈ రకమైన అవగాహనం ఏర్పడిన బోధనా విధానాలు, విద్యాప్రణాళిక, పాఠ్యాంశాలు, విద్యార్థుల్లో పరాయికరణ భావనను కల్గించి తరగతి అభ్యసనా ప్రక్రియలు, చర్చల నుండి దూరం చేస్తారు. అందువల్ల వినూత్నమైన బోదనా వ్యూహాలు, అవసరమైన బోధనాభ్యసన సామాగ్రి స్థానికత్వంతో కూడినపుడు పాఠ్యపుస్తకాలలోని అంశాలతో సంబంధాన్ని కల్గిస్తాయి. వారి అనుభవాలను పంచుకునేందుకు మరియు సంఘర్షణకు నిర్మాణాత్మకంగా ప్రశ్నించగల పరిస్థితిని గుర్తించడానికి విద్యార్థులకు వీలు కల్పిస్తాయి. ప్రత్యేకించి అట్టడగు వర్గాల నుండి బాలికలు మరియు అభ్యాసకులు నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలను చర్చించడానికి, మూస పద్ధతులను ప్రశ్నించడానికి మరియు సమాచారం ఎంపిక చేసుకోవడానికి తరగతి గదులు ప్రజాస్వామ్య ప్రదేశాలుగా ఉండాలి.

## సంస్థలు, వాటి కార్యకలాపాలను, భావజాలాన్ని పరిశీలించడం, ప్రశ్నించడం

సామాజిక నియమాలను, పక్షపాతాలను గురించి ప్రశ్నించడం నేర్చుకోవడమనేది సాంఘీక శాస్త్రాలను అధ్యయనం చేయడంలో ముఖ్యమైన అంశం. విద్యార్థులు వారి సొంత అనుభవాలను ఎదుర్కొవటానికి నేర్చుకోవడానికి వీలు కల్పించుట. తద్వారా విశ్లేషణాత్మక మరియు సృజనాత్మక మనస్తత్వానికి పునాదులు వేయుట. అందువల్ల విద్యార్థులు ఇప్పటికే ఉన్న సంస్థలు, ఆలోచనలు మరియు వాటి కార్యకలాపాలు మరియు గతంతో వాటి అనుసంధాలను ఉద్దేశపూర్వకంగా ప్రశ్నించడం ప్రారంభించే విధంగా ఇతివృత్తాల చర్చను ముందుండి మార్గదర్శకంగా చేయడం ఉపాధ్యాయుడికి చాలా ముఖ్యమైనది. చారిత్రక కాలం నుండి భారతీయ సమాజంలో కులం, తరగతి మరియు లింగ ప్రాతిపదికన వివక్ష ఎలా పనిచేస్తుందో మనకు తెలిసిందే. మహిళలు అలాంటి నిబంధనల ప్రాబల్యాన్ని ప్రశ్నించకుండా దూరంగా లేరు.



బేగం రోకేమా సఖావత్ హెూస్సేన్ ప్రముఖ విద్యావేత్త మరియు సాహిత్యవేత్త. పాట్నా మరియు కలకత్తాలో ముస్లిం బాలికల కోసం పాఠశాలలను ప్రారంభించారు. ఆమె సాంప్రదాయక ఆలోచనలను నిర్భయంగా విమర్శించేది, ప్రతి మత విశ్వాసం యొక్క పెద్దలు మహిళలకు హీనమైన స్థానాన్ని ఇస్తారని వాదించారు. ఆమె 1905లో సుల్తానాస్ డ్రీమ్ పేరుతో ఒక గొప్ప కథ రాసింది. దీనినే సుల్తానా లేడీల్యాండ్ అని పిలుస్తారు. లేడీ ల్యాండ్ మహిళలకు మేఘాల నుండి వర్షాన్ని నియంత్రించడం మరియు ఎగురుతున్న గాలికార్లు వంటి అధ్యయనాలను పని చేయడానికి మరియు అవిష్కరణలను సృష్టించే స్వేచ్ఛ ఉన్న ప్రదేశంను పరిశీలించడానికి మార్గదర్శకత్వం చేశారు.

**సామాజిక మరియు రాజకీయ జీవితం - 7వ తరగతి**



లక్ష్మీ లక్రా ఉత్తర రైల్వేలోని మొదటి మహిళ ఇంజన్ డ్రైవర్. ఒక పేద కుటుంబం నుండి వచ్చిన లక్ష్మీ కష్టపడి చదువుకుంది. తరువాత ఎలక్ట్రానిక్స్‌లో డిప్లొమా పూర్తి చేసింది. తదుపరి రైల్వేబోర్డ్ పరీక్షరాసి, మొదటి విడతలోనే ఉత్తీర్ణత సాధించింది. నేను సవాళ్ళను ప్రేమిస్తున్నాను. ఇది అమ్మాయిల కోసం కాదని ఎవరో చెప్పినదాన్ని అధిగమించి నేను ముందుకు వెళతాను. "అని ఆమె పట్టుదలతో చెప్పింది.

**సామాజిక మరియు రాజకీయ జీవితం - 7వ తరగతి**

## కృత్యం

1. **బోర్డుపై రాసి, విద్యార్థులను చదువమనండి.**
   - బాల్య వివాహాలు
   - కుటుంబ ఆస్తిహక్కు కుమారులది
   - పురుషులు సంరక్షకులు
   - అంటరానితనం
   - వరకట్నం
   - కుమార్తెల కంటే కుమారులకు ప్రాధాన్యత
   - ఋతుస్రావమప్పుడు నిషేధాలు
   - బాలికల శారీరక చైతన్యం, పరిమితులు
   - వితంతువును దూరంగా ఉంచుట (నిషేధించుట)
   - బాలికలు కుటుంబంలో శాశ్వత సభ్యులు కాదు

2. **పై వాటిలో ఏదైన అంశాన్ని ఎంచుకొని సంబంధిత పెట్టెలో ఉంచమని విద్యార్థులను అడగండి:**

| | | |
|---|---|---|
| ఆచరణలు / సాంప్రదాయాలు / నిబంధనలు ప్రబలంగా ఉన్నాయి | ఆచరణలు / సాంప్రదాయాలు / నియమాలను నేనే మార్పులను కోరుకుంటున్నాం | ఆచరణలు / సాంప్రదాయాలు / నియమాలు ప్రబలంగా లేవు |

ప్రబలమైన మార్పు ఉపాధ్యాయులలో వారి సాంఘిక - సాంస్కృతిక పద్ధతులు / సంప్రదాయాలు మరియు వారి జీవన వాస్తవికతలలో వారు ఎదుర్కొంటున్న నిబంధనలకు సంబంధించి విద్యార్థులలో అవగాహన స్థాయిని తెలుసుకోవడానికి సహాయపడుతుంది. కొన్ని సంస్థలు/ఆలోచనలు మరియు అభ్యాసాలు ఎందుకు మార్పు అవసరం అనే దానిపై బాలురు మరియు బాలికలు ఇద్దరి మధ్య చర్చ జరిగే అవకాశం ఉంది.

### ఆర్థిక ప్రక్రియల్లో మహిళల భాగస్వామ్యం

NCERT history tectbook Our Parts III, Chapter - 4. Tribals Dikus and Vision of a Golden Age.

### ఆర్థిక కార్యకలాపాలలో గిరిజన మహిళల పాత్ర – అభ్యాసకుల పరిస్థితులతో అభ్యసన సన్నివేశాలను సమీకృతం చేయడం

'ట్రైబల్స్', డైకూస్ అండ్ విజన్ ఆఫ్ ఎ గోల్డెన్ ఏజ్' (Tribal Dikus and Vision of a Golden Age) అను పాఠ్యాంశం, సమాజాలపై దృష్టిపెడుతుంది. మరియు వలస పాలన వల్ల వారి జీవితాలు ఎలా ప్రభావితమయ్యాయి. పాఠ్యాంశంలో రచయిత వాడిన దృశ్య పరికరాలు చిత్రాలతో పాటు కథనం జీవనాధార కార్యకలాపాలలో గిరిజన

మహిళల యొక్క ముఖ్యమైన పాత్రను స్పష్టంగా సూచిస్తుంది. వందల సంవత్సరాల క్రితం జరిగిన పరిణామాలు/సంఘటనలతో యువ అభ్యాసకులు కొన్ని సార్లు సంబంధం కలిగి ఉండటం చాలా కష్టం. అందువల్ల గతాన్ని వర్తమానంతో అనుసంధానించడం చాలా ముఖ్యం.

ఆర్థిక కార్యకలాపాలలో మహిళల పాత్ర చారిత్రక కాలం నుండి నేటి వరకు మన పాఠ్యపుస్తక కథనంలో తరచుగా విస్మరించబడిన ఒక కోణం. పాఠ్యపుస్తకం కాకుండా ఇతర వనరులను ఉపయోగించడం ద్వారా వార్తాపత్రికలు, పత్రికలు మరియు దృశ్య-శ్రవణ పరికరాలు, అంతర్జాలం మరియు ఇతర వనరుల నుండి సాధ్యమయ్యేలాగా చేయడం, ఇతివృత్తాల బోధనా సమయంలో ఇటువంటి దృక్పథాలను ఏకీకృతం చేయడానికి ఉపాధ్యాయుడికి సహాయపడుతుంది.





ఒరిస్సాలోని దోణగిరి కందాలోని వైవిధ్యభరితమైన ఆర్థిక కార్యకలాపాలు



సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులతో గిరిజన మహిళలు



సుందరగర్ నందలి బుధజరన్ గ్రామంలో "కల్యాన్ మింజాన్" కూరగాయల సాగు

ఒడిసా రాష్ట్రంలోని సుందర్‌గర్ జిల్లాలో మహిళలు సురక్షితమైన మరియు పోషకాహారాన్ని ఉత్పత్తి చేయడానికి, ఆహార భద్రత మరియు సేంద్రీయ వ్యవసాయం ద్వారా మెరుగైన జీవనోపాధిని ఎంచుకున్నారు. జిల్లాలో వేలాది హెక్టార్ల వ్యవసాయ భూములు, కృత్రిమ, కర్బన, రహిత, పదార్థాలతో ప్రకృతిలో ఉన్న ఎరువులు ఎప్పుడూ ఉపయోగించలేదు. "మనం ఉపయోగించేదంతా సేంద్రీయమే. విత్తనాలు కూడా మన స్వంత పొలాలలో ఉత్పత్తి చేసే స్వదేశీ రకాలు" అని బ్రహ్మన్‌మారా గ్రామానికి చెందిన 'నిర్మలా బార్ల' అనే రైతు తెలియజేశారు. వారు వేప ఆకులు, రిచ్ మహువా యొక్క మొలాసిస్, వెల్లుల్లి, ఆవుపేడ మరియు ఆవు మూత్రాన్ని ఉపయోగించి వివిధ సేంద్రీయాల, సేంద్రీయ పురుగుమందులను ఉపయోగిస్తారు.

*Image Source: https://www.lifegate.com/people/lifestyle/tribal-women-organic-agriculture-india*

## ఆరుగురు విద్యార్థులతో కూడిన జట్టు కృత్యం

### పోస్టర్ గ్యాలరీ – గిరిజన సంఘాల కృత్యాలు ఆర్థిక కార్యకలాపాల్లో గిరిజన మహిళల పాత్ర

ఇది మనం అర్థం చేసుకోవడం ద్వారా వారి పాత్రలను అభివృద్ధి చేయవచ్చు. ఉపాధ్యాయుడు ఈ కింది దశల ద్వారా విద్యార్థులకు మార్గనిర్దేశం చేయవచ్చు.

#### మొదటి దశ

ఆరుగురు విద్యార్థుల బృందాన్ని ఒక నిర్దిష్ట ప్రాంతంలో నివసించడానికి కేటాయించవచ్చు. ఉదాహరణకు పశ్చిమ ప్రాంతానికి బెందిన భిల్స్, ఈశాన్య ప్రాంతం యొక్క ఖాసిస్, మధ్య బారతదేశపు గోండ్స్, ఉత్తర ప్రాంతానికి చెందిన గాడిస్ మొదలైనవి.

#### రెండవ దశ

విద్యార్థులు సేకరించిన పదార్థాలు ఇవి

ఎ) ఛాయాచిత్రాలు బి) దృష్టాంతాలు సి) పోస్టర్లు డి) కరపత్రాలు ఇ) వార్తా క్లిపింగ్స్ ఎఫ్) ఆర్థిక మరియు వ్యవసాయ కార్యకలాపాల గురించి జానపద గేయాలు

#### మూడవ దశ

పోస్టర్‌ను తయారుచేయడం. ఎ) గిరిజన సమూహం ఉనికిని (మ్యాప్) పటం ద్వారా గుర్తించడం. బి) ఆ పోస్టర్ గిరిజన ఆర్థిక వ్యవస్థలో మహిళల యొక్క ముఖ్యమైన పాత్రను తెలియజేయగలిగేలా దృశ్యాలను/చిత్రాలను కలిగి ఉండాలి. సి) గిరిజన సమాజం యొక్క ఆర్థిక కార్యకలాపాలలో కొనసాగింపు మరియు మార్పు.

#### నాలుగవ దశ

చర్చ పూర్తయిన తరువాత, తరగతిలో పోస్టర్లు ప్రదర్శించాలి. తదుపరి చర్చించాలి.

#### చర్చించాల్సిన అంశాలు

దేశంలోని గిరిజన సమూహాలలో మహిళలు చేసే కృత్యాలలో ఏమైనా సారూప్యతలు ఉన్నాయా?

- గిరిజన సమూహంలోని సభ్యులు నిర్వహిస్తున్న ఆర్థిక కృత్యాలలో ఏమైనా సారూప్యతలు ఉన్నాయా?
- గిరిజన సమూహంలోని సభ్యులు నిర్వహిస్తున్న ఆర్థిక కృత్యాలలో లింగ విభజన ఉందా?
- గిరిజన మహిళల భాగస్వామ్యం ఎలా ఉంది? ఆర్థిక కృత్యాలలో అభివృద్ధి చెందిందా?
- ఆర్థిక ప్రక్రియలలో గిరిజన మహిళల జీవితాల అభివృద్ధి ఎలా ప్రభావితం చేసింది?

### గణిత బోధన ద్వారా లింగభావనను సమీకృతం చేయడం

ప్రతి ఒక్కరు గణితాన్ని వినియోగిస్తారు. కానీ చాలా మంది విద్యార్థులకు ముఖ్యంగా బాలికలకు ఇప్పటికి కూడా గణితజ్ఞానం అందుబాటులో లేని జ్ఞానంగా మిగిలిపోయింది. గణితానికి సంబంధించిన అంశాలను చర్చించునపుడు పురుషులను గురించి తక్కువగా ఆలోచించాలి. గణితం అమ్మాయిల కోసం కాదనే ఒక అపోహ


నెలకొని ఉంది. దాని బోధనలో లింగ వివక్ష మరియు మూసపోతకు అవకాశం లేదు. ఈ విషయాన్ని మన విద్యాప్రణాళిక ద్వారా మరియు ఉపాధ్యాయుల బోధనాభ్యసన ప్రక్రియల ద్వారా విచ్ఛిన్నం చేయడం ముఖ్యం. ఇంటి పనులను కూడా గణితం ద్వారా సమర్థవంతంగా చేయగలరని, ఇందుకోసం కుటుంబ సభ్యుల బాధ్యతలను పంచడం బాధ్యతగా భావించాలనే విషయాన్ని అర్థం చేయించాలి. ప్రతి పనిలో వినియోగించే శ్రమ, శక్తి, పనులను లెక్కించేటపుడు అన్ని రంగాలలో శ్రమను గౌరవించేలా చూడాలి. ప్రతి ఉద్యోగం, నిర్వాహకులు, వ్యాపారులు, వ్యవస్థాపకులు, పైలెట్లు, శాస్త్రవేత్తలు, గణిత శాస్త్రజ్ఞులు వంటి అన్నింటిల్లో మహిళలు / బాలికలు భాగస్వామ్యాన్ని పెంచాలి. కుటుంబ ఆస్తిలో పురుషులకు, స్త్రీలకు సమాన హక్కు ఉందనే విషయాన్ని గణితంలోని ఉదాహరణల/దృష్టాంతాల ద్వారా చూపాలి.

### కృత్యం- 1

2011 జనాభా లెక్కల ఆధారంగా రాష్ట్ర మరియు భారతదేశ జనాభాకు సంబంధించిన సమాచారాన్ని అందించండి. భారతదేశంలో స్త్రీ జనాభా పురుష జనాభా కంటే ఎందుకు తక్కువగా ఉందో ఇప్పుడు విశ్లేషించండి. క్షీణిస్తున్న లింగ నిష్పత్తి సమస్య గురించి అవగాహన కల్పించడం ఈ కృత్యం యొక్క ఉద్దేశ్యం.

### కృత్యం - 2

మహిళలను తక్కువ వేతనాలు ఇవ్వడం గురించి ప్రసార మాధ్యమాలలో వచ్చే వార్త ఆధారంగా పిల్లలను గణిత సమస్య సాధనాల రహితంగా చర్చించడానికి ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి. ప్రాథమిక స్థాయిలో ఎన్.సి.ఇ.ఆర్.టి పాఠ్యపుస్తకం మ్యాథ్-మ్యాజిక్‌లో పారిశ్రామికవేత్తలుగా రైతులు, ఆస్తి యజమానులు వంటి ఉత్పాదక మరియు నిర్ణయాత్మక పాత్రలలో మహిళలను చిత్రీకరించారు. మగవారిని వంట ఇంటి పనులలో నిమగ్నమై ఉన్నట్లు చూపారు. మహిళలు తమ హక్కుల కోసం పోరాడుతున్నట్లు, పురుషాధికత్యతను సవాలు చేస్తూన్నట్లు ఉందా.




## సైన్స్ బోధనతో లింగభావనను సమీకృతం చేయడం

చారిత్రాత్మకంగా సైన్స్ మరియు టెక్నాలజీకి సంబంధించిన వాటి నుండి మహిళలు మినహాయించబడ్డారు. వారు ఎల్లప్పుడూ పోషణ, పిల్లల పెంపకం మరియు గృహకృత్యాలతో, ఇంటిపనులతో ముడిపడి ఉన్నారు. సాంకేతికంగా, శాస్త్రపరంగా వారి భాగస్వామ్యం ఉన్నప్పటికీ చరిత్రలో నిక్షిప్తమైపోయారు. సాంకేతిక పరిజ్ఞానం గతంలో ఉన్నప్పటికినీ వారు చేసేది కాదని, చేయలేరని భావించారు. దీనివల్ల బాలికలు మరియు మహిళలు సాంకేతిక రంగానికి సంబంధించిన రంగాలలో ప్రవేశించడానికి వెనుకాడుతున్నారు.

సైన్సు హైతబద్ధమైన ఆలోచనను ప్రేరేపిస్తుంది. తరగతి, కుల, లింగం మరియు మతం ఆధారంగా పక్షపాతాలను తగ్గించడానికి సహాయపడుతుంది. భౌతిక గుణాలు మరియు వ్యత్యాసం ఆధిపత్యాన్ని ప్రతిబింబించవని సైన్స్ ద్వారా విద్యార్థుల నేర్పించవచ్చు. బాలురు, బాలికలు మరియు లింగమార్పిడి మధ్య ఎటువంటి వివక్ష

ఉండకూడదు. ప్రాథమికంగా శరీర నిర్మాణం విధులు మరియు అవసరాలు, బాలురు బాలికలు మరియు లింగ మార్పిడి కోసం కూడా సమానంగా ఉంటాయి. ఒకరిని మరొకరి కంటే బలమైన వారుగా వర్గీకరించకుండా, అన్ని లింగాల అవకలన సామర్థ్యాలను గుర్తించాలి. అందువల్ల ఆహారం, ఆరోగ్య సంరక్షణ మరియు అభ్యసన అనుభవాలను కల్పించడంలో ఎటువంటి వివక్ష చూపకూడదు. పర్యావరణాన్ని పరిరక్షించడంలో మహిళల పాత్ర మరియు వారి జీవితం యొక్క ప్రభావాన్ని ఎత్తిచూపాలి.

## కృత్యం

సైన్స్ మరియు టెక్నాలజీకి సంబంధించిన అంశాలలో మీ రాష్ట్రం/ప్రాంతంలోని మహిళల విజయ గాథలు చర్చించండి. వారి నిజజీవితంలో అలాంటి విజయాలు ఉన్నచో దానిని అందరితో పంచుకోమనండి. ఆయా రంగాలలో మహిళలు ఎదుర్కొనే/అనుభవించే వివక్ష రకాలు ఏమిటి?

ఎన్.సి.ఇ.ఆర్.టి–పరిసరాల విజ్ఞానం పాఠ్యపుస్తకాల్లో అల్వార్‌కు చెందిన దార్కిమాయ్, 5వ తరగతి పుస్తకంలో ఆమె గురించి ఉదాహరణలు ఉన్నాయి. ఆమె గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించడంలో సహాయపడింది. తరుణ్ భారత్ సంఘ్ అను సంస్థ సహాయముతో సరస్సును నిర్మించింది. తన రాష్ట్రంలోని అడవులను సంరక్షించడంలో సూర్యమణి చేసిన కృషి మరో ఉదాహరణ. ఈమె జార్ఖండ్ యొక్క గిరిజన సమాజానికి చెందిన ఒక మహిళ.

## ముగింపు

### *సూర్యమణి జీవనప్రమాణం*



పాఠ్యపుస్తకాలు, బోధనా విధానాల ద్వారా లింగభావనకు సంబంధించిన అంశాలను అర్థం చేసుకోవడానికి ఈ విధానాలతో మాడ్యులు దోహదపడుతుంది. విద్యాప్రణాళిక, పాఠ్యాంశాల బోధనలోని లింగ పక్షపాతం యొక్క అంశాలను గుర్తించడానికి, ఉపాధ్యాయులకు అవకాశం లభిస్తుంది. పురుష మరియు స్త్రీ పాత్రలకు పక్షపాతం లేకుండా స్నేహం చేయగలుగుతారు. భాషా పక్షపాతాన్ని గుర్తించాలి. రాజకీయ, సామాజిక మరియు ఆర్థిక ప్రక్రియలలో మహిళల భాగస్వామ్యాన్ని గుర్తించాలి. పాఠ్యం, పాఠ్యేతర విషయాలలో మహిళల చిత్రణను పరిశీలించండి. అందువల్ల లింగ సున్నితత్వం అనేది ఉపాధ్యాయులు, వారి బోధనా అభ్యాస ప్రక్రియలలో ఏకీకృతం కావాలి. మాడ్యూల్ లింగ సున్నితమైన విద్య యొక్క దృష్టిని సూచిస్తుంది. ఇది వారి కుటుంబాలు, సంఘాలు మరియు దేశంలో స్త్రీ, పురుష పాత్రలకు గౌరవాన్ని ఇవ్వడాన్ని ప్రోత్సహించడంలో సహాయపడుతుంది.

## మూల్యాంకనం

ఇప్పుడు మీకు లింగ సమస్య గురించి తెలుసు కదా! తరగతి గదిలో ఈ సమస్యలను పరిష్కరించడానికి మీరు ఏ చర్యలు తీసుకుంటారు?

1) బాలురు మరియు బాలికలు సమానంగా పాల్గొనడాన్ని ప్రోత్సహించే ఏ విధమైన బోధనా విధానాలను మీరు వినియోగిస్తారు?

2) మీరు ఉపయోగించే పాఠ్యపుస్తకాలలో లింగ – ప్రతిస్పందనలు ఎలా ఉన్నాయి?

3) భాష వాడకంలో లింగ పక్షపాతం / మూస పద్ధతులను మీరు గుర్తించారా?

4) బాలురు, బాలికలకు, సైన్స్ అభ్యసనాన్ని ప్రోత్సహించడానికి మీరు ఏ కృత్యాలు సూచిస్తారు?

5) మహిళల జీవితాలు మరియు అనుభవాల వాస్తవికతను ప్రతిబింబించే గణిత సమస్యలు మరియు అభ్యాసాలను, గుర్తించండి, భాగాస్వామ్యాన్ని గుర్తించండి.

## References


NCERT. 1997. *Women's Equality and Empowerment through Curriculum – A Handbook for Teachers at Upper Primary Stage*. Department of Women Studies,

———. 2006. *Position Paper*. National Focus Group on Gender Issues in Education.

———. 2013. *Training Material for Teacher Educators on Gender Equality and Empowerment*, Vol. I Perspectives on Gender and Society.

———. 2013. *Training Material for Teacher Educators on Gender Equality and Empowerment*, Vol. II Gender and Schooling Society.

———. 2013. *Training Material for Teacher Educators on Gender Equality and Empowerment*, Vol. III Gender and Women's Empowerment,

———. 2018. Environmental Studies (Classes III–V). *Looking Around*.

———. 2018. *Math–Magic* (Classes III–V).

———. 2018. *Marigold* (Class III–V).

———. 2018. *ITPD Package and Social Sciences* (Secondary Level).

———. 2018. *Our Pasts-III*. History Textbook (Class VIII).

———. 2018. *Social and Political Life-II.* Textbook (Class VII).


## Web links

https://www.youtube.com/watch?v=aOLYIzJnKT4

https://www.youtube.com/watch?v=DvBksrnS1RY&t=1s

https://www.youtube.com/watch?v=wjReU80Nx9U

https://www.youtube.com/watch?v=jV3wH0hPVRk&t=558s

https://www.youtube.com/watch?v=daaSNSV7WP4

https://www.youtube.com/watch?v=VC9YN3O0mGc